వైభవం... అభిషేక మహోత్సవం




భక్తి కీర్తనలు ఆలపిస్తున్న కళాకారులు



కళాకారులను సన్మానిస్తున్న ఆలయ కమిటీ సభ్యులు



స్వామివారి దర్శనానికి వేచివున్న భక్తులు



దీపకాంతుల మధ్య స్వామి దివ్యప్రభ

వాసుదేవ పెరుమాళ్‌స్వామి బ్రహ్మోత్సవాలు రెండోరోజు శనివారం ఘనంగా నిర్వహించారు. గోవిందా.. జై శ్రీమన్నారాయణ నామస్మరణల మధ్య అభిషేక మహోత్సవం వైభవంగా జరిగింది. స్వామివారి నిజ స్వరూపాన్ని భక్తులు దర్శించుకున్నారు. నిజస్వరూపానికి అభిషేకం చేయడంతో ఉత్సవాలు ప్రారంభమైనట్లు ఆలయ ప్రధాన అర్చకులు, వేదపండితులు గోపినాంబాళ్ల దాసుకూర్మాచార్యులు తెలియజేశారు. అర్చకులు సచ్చిదానందపాఢి, అనిల్‌స్వామి, ఘనశ్యాంలతో పాటు పండితులు, అర్చకులు వేదమంత్రోచ్చారణల మధ్య స్వామివారికి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం జీయర్‌స్వాముల అనుగ్రహభాషణం జరిగింది. విశ్వక్సేన ఆరాధన, వైనతేయ పటాధివాసం, ఋత్విక్‌వరుణం తదితర కార్యక్రమాలు జరిగాయి. మందస ఎస్‌ఐ ఎనుకోటి రవికుమార్ ఆధ్వర్యంలో 10 మంది ఏఎస్‌ఐలు, 10 మంది హెచ్‌సీలు, 30 మంది పీసీలు, ఐదుగురు హోంగార్డులు పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేశారు. ఉత్సవాల్లో ఎవరైనా అల్లర్లు చేస్తే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

– మందస

క్లుప్తంగా

దరఖాస్తుల ఆహ్వానం

మందస: ఐసీడీఎస్ మందస ప్రాజెక్టు పరిధిలోని సోంపేట, మందస మండలాల్లో ఖాళీగా ఉన్న అంగన్‌వాడీ పోస్టులకు దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు సీడీపీవో కె.వసుంధరాదేవి శనివారం ఒక ప్రకటనలో తెలియజేశారు. సోంపేట మండలంలోని రామయ్యపట్నం, మందస మండలంలోని వాసుదేవపురం, లింబుగాం, పిల్లిబుడారిసింగి గ్రామాల్లో అంగన్‌వాడీ సహాయకుల పోస్టులకు ఈనెల 18వ తేదీ సాయంత్రం 5 గంటల్లోపు దరఖాస్తులు మందస కార్యాలయంలో అందజేయాలని సూచించారు. మరిన్ని వివరాలకు కార్యాలయంలో సంప్రదించాలన్నారు.

నాటుసారాతో ఒకరు అరెస్ట్

మందస: నాటుసారాతో ఒకరిని అరెస్టు చేసినట్లు ఎస్‌ఐ వై.రవికుమార్ శనివారం తెలియజేశారు. సాబకోట పంచాయతీ బుడంబో గ్రామానికి చెందిన సవర కామరాజు 42 సారా ప్యాకెట్లు అమ్ముతుండగా పట్టుకుని, అరెస్ట్ చేశామన్నారు. నిందితుడిని కోర్టుకు తరలించినట్లు వెల్లడించారు.

ఉత్సాహంగా క్రికెట్ పోటీలు



మ్యాచ్ జరుగుతున్న దృశ్యం

ఇచ్ఛాపురం రూరల్: మండలంలోని ఈదుపురం గ్రామంలో ఇంద్రాయిణీ క్రికెట్ టోర్నమెంట్ వారం రోజులుగా ఉత్సాహంగా సాగుతోంది. ఉత్కళాంధ్ర స్థాయి పోటీల్లో శనివారం ఒడిశా పేటూరు, ఇచ్ఛాపురం ఫ్రెండ్స్ లెవన్ జట్ల మధ్య మ్యాచ్ జరిగింది. ముందుగా బ్యాటింగ్ చేసిన పేటూరు జట్టు 10 ఓవర్లకు 122 పరుగులు చేయగా, అనంతరం బ్యాటింగ్ చేసిన ఇచ్ఛాపురం జట్టు 10 ఓవర్లకు 5 వికెట్లు కోల్పోయి 82 పరుగులు మాత్రమే సాధించి ఓటమి పాలైంది.

వేంకటేశ్వరునికి ప్రత్యేక పూజలు



పూజలందుకుంటున్న వేంకటేశ్వరస్వామి

ఇచ్ఛాపురం రూరల్: మండలంలోని ఈదుపురంలో ఉన్న వేంకటేశ్వర స్వామి ఆలయంలో శనివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ప్రథమ వార్షికోత్సవంలో భాగంగా ఆలయ ధర్మకర్త అంబటి లింగరాజు దంపతులు విశేష హోమం చేపట్టారు. కార్యక్రమాల్లో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

ఆక్రమణలు తొలగింపు



ఆక్రమణలు తొలగిస్తున్న పంచాయతీ సిబ్బంది

టెక్కలి: టెక్కలి మేజర్ పంచాయతీ పరిధిలోని పలు వీధుల్లో మురుగు నీటి కాలువలను ఆక్రమిస్తూ చేపట్టిన నిర్మాణాలను సర్పంచ్ జి.సుజాత ఆధ్వర్యంలో పంచాయతీ యంత్రాంగం శనివారం తొలగించారు. మురుగునీటి వ్యవస్థను సక్రమంగా నిర్వహించే క్రమంలో చర్యలు చేపడుతున్నట్లు పేర్కొన్నారు.

ఆత్మీయ సమ్మేళనం



నాటి ఉపాధ్యాయులతో పూర్వ విద్యార్థులు

కంచిలి: స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 1995–96లో పదో తరగతి పూర్తిచేసిన విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం పాఠశాల ఆవరణలో శనివారం ఉల్లాసంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అప్పటి ఉపాధ్యాయులను ఘనంగా సత్కరించుకున్నారు. సమాజం అభివృద్ధిలో గురువుల పాత్ర చాలా ఉన్నతమైనదని పూర్వపు ఉపాధ్యాయులు ఎల్.వెంకటరావు, ఎస్.వెంకటరావు, సాంబమూర్తి, జి.జానకిరామయ్య, బి.ప్రసాదరావు, కె.కృష్ణ, జె.భగవతిలు పేర్కొన్నారు. అనంతరం నాటి జ్ఞాపకాలను విద్యార్థులు నెమరువేసుకున్నారు. కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు జాయి దశరథ, ఎస్.రమేష్, కె.సత్యనారాయణ, కేశవ, చింతామణి, జి.శోభన్‌బాబు తదితరులు పాల్గొన్నారు.

శానిటేషన్ డ్రైవ్ పరిశీలన

కవిటి: పరిసరాల పరిశుభ్రత ప్రజలందరి సామాజిక బాధ్యత అని కవిటి పంచాయతీ ఈవో జి.వీరభద్రస్వామి అన్నారు. పంచాయతీలో శానిటేషన్ డ్రైవ్‌ను శనివారం పరిశీలించారు. తడి, పొడి చెత్తను వేరుచేసి పారిశుద్ధ్య కార్మికులకు అందించాలని సూచించారు.

వెట్టి చాకిరీ నిర్మూలనకు చర్యలు



అవగాహన కల్పిస్తున్న కార్మిక శాఖాధికారులు

టెక్కలి: ఏదైనా వ్యాపార సంస్థ, పరిశ్రమలు, ఇతర వాణిజ్య సంస్థల్లో పనిచేస్తున్న కార్మికులకు ఆయా యజమానుల నుంచి ఎదురయ్యే వెట్టి చాకిరీ పరిస్థితుల నుంచి విముక్తి కల్పించే విధంగా ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటోందని టెక్కలి సహాయ కార్మికశాఖాధికారి ఆర్.రాధాకుమారి అన్నారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు టెక్కలి పరిసర ప్రాంతాల్లోని గ్రానైట్ క్వారీలు, పరిశ్రమలు, రైస్ మిల్లులు, హోటల్స్, జీడి పరిశ్రమల్లో శనివారం తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా సంస్థల్లో పనిచేస్తున్న కార్మికులకు యజమానుల నుంచి ఏమైనా ఇబ్బందులు ఉన్నాయా అనే విషయాన్ని తెలుసుకున్నారు. అనంతరం కార్మిక శాఖాధికారి రాధాకుమారి మాట్లాడుతూ.. కొన్ని సంస్థల్లో పనిచేస్తున్న కార్మికులు అత్యవసర పరిస్థితుల్లో యజమానుల వద్ద అప్పులు చేస్తారని, ఇదే ఆసరాగా తీసుకుని కార్మికులను యజమానులు తీవ్రంగా వేధిస్తుంటారని గుర్తు చేశారు. ఇటువంటి పరిస్థితుల నుంచి వారిని విముక్తి కల్పించేందుకు ప్రత్యేక డ్రైవ్ నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు. ఆమెతో పాటు చైల్డ్‌లైన్, రెవెన్యూ సిబ్బంది వెంకట్రావు, నాగరాజు తదితరులు ఉన్నారు.

ఆలయం ప్రతిష్ట



ఉత్సవాలు గురించి చర్చిస్తున్న పేరాడ తిలక్ తదితరులు



అమ్మవారికి పూజలు చేస్తున్న దృశ్యం

కోటబొమ్మాళి: మండలంలోని చిన్నసాన గ్రామంలో నూతనంగా నిర్మించిన రేణుకా ఎల్లమ్మ ఆలయం శనివారం ప్రతిష్టించారు. దీనిలో భాగంగా ఈనెల 28న జామియాత్రను నిర్వహించనున్నట్లు సర్పంచ్ బోనెల ఎల్లయ్య తెలియజేశారు. కార్యక్రమంలో మేడిబోయిన నారాయణరావు, బలగ సూర్యారావు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా కోదండ రామస్వామి జాతర

మండలంలోని శ్రీజగన్నాథపురం పంచాయతీ పాడుగుపాడు గ్రామంలో కోదండ రామస్వామి జాతర ఉత్సవాలు ఘనంగా నిర్వహిస్తున్నారు. దీనిలో భాగంగా శుక్రవారం అర్ధరాత్రి స్వామివారిని రాష్ట్ర కళింగ కార్పొరేషన్ చైర్మన్ పేరాడ తిలక్, నందిగాం ఎంపీపీ నందిగాం శ్రీరామమూర్తి తదితరులు దర్శించుకున్నారు. వారిని సర్పంచ్ నూక సత్యరాజు, ఆలయ నిర్వాహకులు సాదరంగా ఆహ్వానించి తీర్థప్రసాదాలు అందజేశారు. వారితో పాటు జెడ్పీటీసీ దుబ్బ వెంకటరావు, ఎంపీటీసీ సింగూరు వాసు, కళింగ కార్పొరేషన్ డైరెక్టర్ ఎస్.హేమసుందరరాజు, మండల పరిషత్ ప్రత్యేక ఆహ్వానితుడు రోణంకి మల్లయ్య తదితరుల ఉన్నారు.

అనవసర విమర్శలు చేస్తే సహించం



మాట్లాడుతున్న వైఎస్సార్‌సీపీ నాయకులు

కాశీబుగ్గ: వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీపై అనవసర విమర్శలు చేస్తే సహించేది లేదని పలాస నియోజకవర్గ నాయకులు స్పష్టం చేశారు. ఈ మేరకు శనివారం కాశీబుగ్గలో మీడియాతో మాట్లాడుతూ.. పార్టీ ప్రతిష్టను దిగజార్చే చర్యలను తిప్పికొడతామన్నారు. రానున్న ఎన్నికల్లో పార్టీ విజయానికి అందరూ సమష్టిగా పనిచేయాలని సూచించారు. కార్యక్రమంలో పార్టీ జిల్లా కార్యదర్శి దువ్వాడ హేమబాబుచౌదరి, పట్టణ అధ్యక్షుడు దువ్వాడ శ్రీకాంత్, అగ్నికుల క్షత్రియ కార్పొరేషన్ డైరెక్టర్ జుత్తు నీలకంఠం, మార్పు యుగంధర్, కమలమ్మ, అప్పారావు, అఖిలేష్ యాదవ్, తిమ్మల విజయ్‌కుమార్, సాలిన ఉమాపతి తదితరులు పాల్గొన్నారు.

సంక్షిప్తంగా...

త్వరితగతిన ఇళ్ల నిర్మాణాలు



మాట్లాడుతున్న మల్లేశ్వరరావు

కాశీబుగ్గ: వైఎస్సార్, జగనన్న కాలనీల్లో ఇళ్ల నిర్మాణాలను త్వరితగతిన పూర్తి చేయాలని పలాస-కాశీబుగ్గ మున్సిపాలిటీ సోషల్ డవలప్‌మెంట్ స్పెషలిస్టు చెన్నూరు మల్లేశ్వరరావు అన్నారు. స్థానిక మెప్మా కార్యాలయంలో మహిళా సంఘ సభ్యులు, ఆర్పీలతో నిర్మాణాలపై శనివారం చర్చించారు. బిల్లుల మంజూరులో ఇబ్బందులు ఎదురైతే 99492 56501 నంబర్‌కు సమాచారం అందించాలని సూచించారు. సమావేశంలో టీఎంసీ బి.భాస్కరరావు, సీవో స్వప్న, డీఈవో బోర విజయకుమార్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

దుస్తులు పంపిణీ



బాలికలకు దుస్తులు అందజేస్తున్న ప్రవాస భారతీయులు

కాశీబుగ్గ: పలాస బాలికల గిరిజన వసతి గృహంలో విద్యనభ్యసిస్తున్న 60 మంది గిరిజన బాలికలకు ప్రవాస భారతీయులు శనివారం దుస్తులు పంపిణీ చేపట్టారు. పలాస లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో అమెరికా నుంచి వచ్చిన సోషల్‌వర్క్ డాక్టర్ నవీన్, నటలిలు రూ.30 వేలు విలువైన డ్రస్ మెటీరియల్ అందించారు. కార్యక్రమంలో మాజీ ఎంపీ డాక్టర్ కణితి విశ్వనాథం, లయన్స్ అధ్యక్షుడు ఎస్.అప్పారావు, కార్యదర్శి మాధవరావు, కేవీ రామన్న, హేమాచలం, కుమార్ నాయక్, ఉషా, కృష్ణవేణి తదితరులు పాల్గొన్నారు.

నేత్రపర్వంగా రామలింగేశ్వరస్వామి కల్యాణం



స్వామివారి కల్యాణం నిర్వహిస్తున్న దృశ్యం

టెక్కలి: స్థానిక ఎన్టీఆర్ కాలనీలో ఉన్న ఉమా రామలింగేశ్వర స్వామి ఆలయంలో స్వామివారి కల్యాణాన్ని శనివారం నేత్రపర్వంగా నిర్వహించారు. ఆలయ అర్చకుడు కాశీ, ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో వేద పండితుల సమక్షంలో వేద మంత్రాలతో స్వామివారి కల్యాణం జరిపించారు. కార్యక్రమంలో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

గ్రామాల అభివృద్ధే ధ్యేయం

కంచిలి: గ్రామాల అభివృద్ధే ప్రభుత్వ ధ్యేయమని ఎంపీపీ పైల దేవదాస్‌రెడ్డి అన్నారు. మండలంలోని జాడుపూడి గ్రామంలో ఉన్న వేణుగోపాల స్వామి దేవాలయం ప్రాంగణంలో సామాజిక మండపం నిర్మాణానికి శనివారం భూమిపూజ చేశారు. కార్యక్రమంలో సర్పంచ్ పలికల దాక్షాయణి, పార్టీ నేత జయరాం, మండల వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు వజ్జ మృత్యుంజయరావు, పీఏసీఎస్ అధ్యక్షుడు గుమ్మడి రామదాసు, గ్రామస్తులు పిలక సోమేష్, జామి నూకయ్య, పిలక చిన్నబాబు, పిలక కృష్ణారావు, పిలక మోహన్‌స్వామి, చిరంజీవి పాల్గొన్నారు.

సీడీపీవోగా ఇందిర

ఇచ్ఛాపురం: ఇచ్ఛాపురం అర్బన్ అంగన్‌వాడీ సీడీపీవోగా చింతాడ ఇందిర నియమితులయ్యారు. ఈ మేరకు అర్బన్ పరిధిలోని ఖాళీలను భర్తీ చేసేందుకు దరఖాస్తులు చేసుకోవాలని శనివారం ఒక ప్రకటనలో ద్వారా కోరారు. 3, 8, 13, 22 వార్డుల పరిధిలోని అంగన్‌వాడీ కేంద్రాల్లో అంగన్‌వాడీ కార్యకర్తలు, సహాయకుల పోస్టులను ఓపెన్ కేటగిరీలో భర్తీ చేయనున్నట్లు వెల్లడించారు.

పౌష్టికాహారంతో సంపూర్ణ ఆరోగ్యం



పౌష్టికాహారం పంపిణీ చేస్తున్న సర్పంచ్ సింహాచలం

కంచిలి: గర్భిణులు, బాలింతలు పౌష్టికాహారం తీసుకుంటే సంపూర్ణ ఆరోగ్యం లభిస్తుందని బొగాబెణి సర్పంచ్ గణప సింహాచలం అన్నారు. పంచాయతీ పరిధి జెన్నాగాయి గ్రామంలోని అంగన్‌వాడీ కేంద్రంలో పౌరసరఫరాల శాఖ ద్వారా సరఫరా చేసిన గుడ్లు, ఇతర పౌష్టికాహారాన్ని లబ్ధిదారులకు శనివారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పారదర్శకంగా అర్హులందరికీ పౌష్టికాహారం పంపిణీ చేయాలని సూచించారు.

కరోనాలో సేవలకు డాక్టరేట్



డాక్టరేట్ అందుకుంటున్న రాజశేఖర్

టెక్కలి రూరల్: టెక్కలి మండలం జయకృష్ణపురం గ్రామానికి చెందిన సత్తారు రాజశేఖర్ అనే గ్రామీణ వైద్యుడు(ఆర్‌ఎంపీ)కి ఢిల్లీకి చెందిన మ్యాజిక్ బుక్ ఆఫ్ రికార్డ్స్ ఆర్ట్ యూనివర్సిటీ వారు డాక్టరేట్‌ను అందజేశారు. కరోనా సమయంలో ప్రజలకు చేసిన ఉత్తమ సేవలను గుర్తించి శుక్రవారం డాక్టరేట్‌ను అందించారని రాజశేఖర్ తెలిపారు. ఆయనను పలువురు అభినందించారు.

దేవునల్తాడలో వైద్య శిబిరం



మందులు పంపిణీ చేస్తున్న సర్పంచ్ వరదరాజు తదతరులు

వజ్రపుకొత్తూరు: మండలంలోని దేవునల్తాడ గ్రామంలో ఉచిత మెగా వైద్య శిబిరాన్ని శనివారం నిర్వహించారు. మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజు ఆదేశాలతో స్థానిక సచివాలయంలో రాగోలు జెమ్స్ ఆస్పత్రి సౌజన్యంతో నిర్వహించిన శిబిరాన్ని సర్పంచ్ టి.వరదరాజులు ప్రారంభించారు. సుమారు 600 మందికి వైద్య పరీక్షలు చేపట్టి ఉచితంగా మందులు సరఫరా చేశారు. వ్యాధి తీవ్రత ఉన్నవారిని రాగోలు జెమ్స్ ఆస్పత్రికి రిఫర్ చేశారు. కార్యక్రమంలో ఎంపీటీసీ సభ్యులు సౌదాల వెంకన్న, పంచాయతీ కార్యదర్శి కె.కామరాజు, గాలి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

పరామర్శ



మోహనరావు కుటుంబ సభ్యులను పరామర్శిస్తున్న ఎంపీపీ దేవదాస్ రెడ్డి తదితరులు

కంచిలి: మండలంలోని పురుషోత్తపురం పంచాయతీ ఆర్.గెద్దలపాడు గ్రామానికి చెందిన ఉప్పాడ కేశవరావు(40), కొల్లూరు గ్రామానికి చెందిన బుడ్డెపు ధర్మారావు కుమారుడు మోహనరావు(45)లు ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. దీంతో ఆయా కుటుంబాలను ఎంపీపీ పైల దేవదాస్‌రెడ్డి శనివారం పరామర్శించారు. ఆ కుటుంబాలకు అండగా ఉంటామని తెలియజేశారు. ఆయనతో పాటు మండల వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు వజ్జ మృత్యుంజయరావు, పీఏసీఎస్ అధ్యక్షుడు గుమ్మడి రామదాసు, ఎంపీటీసీ సభ్యుడు బుడ్డెపు విశ్వనాథం, పైల లక్ష్మీనారాయణ, పైల గణేష్ తదితరులు పాల్గొన్నారు.

వైఎస్సార్‌సీపీ సోషల్ మీడియా కార్యవర్గాల ప్రకటన

వైఎస్సార్‌సీపీ సోషల్ మీడియా మండల కమిటీ నియామకాలు చేపడుతూ ఆ పార్టీ కేంద్ర కార్యాలయం నుంచి శనివారం ప్రకటన విడుదలైంది.

టెక్కలి మండలం: కన్వీనర్ ధవళ నరేష్, కో-కన్వీనర్లు బమ్మిడి మల్లేశ్వరరావు, ఆళ్ల నరేష్, ధవళ గౌతమ్, కెల్లి.నాగేంద్ర.

నందిగాం మండలం: కన్వీనర్ కొత్తూరు త్రినాథరావు, కో-కన్వీనర్లు దాసరి ప్రసాద్, పోలాకి ఈశ్వరరావు, దట్టి శాంతారావు, దొంకాన గిరి.

కోటబొమ్మాళి మండలం: కన్వీనర్ యర్ల మహేష్, కో-కన్వీనర్లు సింగూరు నారాయణరావు, ఉర్జాన సురేష్, కెల్లి లచ్చన్న, నెయ్యిల సురేష్‌కుమార్.

సంతబొమ్మాళి మండలం: కన్వీనర్ వజ్జ గోపాలకృష్ణ, కో-కన్వీనర్లు పీన పాపారావు, పేడాడ ప్రశాంత్‌కుమార్, కల్లూరి పాపారావు, సూరాడ జోగారావు

సోంపేట మండలం: కన్వీనర్ సునీల్ తిరుపతి, కో-కన్వీనర్లు ప్రవీణ్ దున్న, శంకర్ తద్ర, మద్దు సిసింద్రీ, పాతిన నాని, జోకి రుషికేష్, బెందాళం విక్రమ్.

కంచిలి మండలం: కన్వీనర్ డొక్కరి హేమరాజు, కో-కన్వీనర్లు తారక్ కోరాడ, మురపాల నారాయణ, బోర భాస్కర్‌రెడ్డి, డాక్టర్ జగబంధు.

కవిటి మండలం: కన్వీనర్ కడియాల సాయి కుమార్, కో-కన్వీనర్లు తలగాన జయరాం, బి.వైకుంఠరావు, సప్ప శ్రీనివాస్, ఎస్.పి.ప్రవీణ్, ధర్మాన ఆనంద్, ఈగల వల్లభరావు.

ఇచ్ఛాపురం మండలం: కన్వీనర్ కొయ్య ధనుంజయరెడ్డి, కో-కన్వీనర్లు శ్రీరాం కొఠారి, హనుమంతు రెడ్డి కొచ్చర్ల, తులసీరాం ఇసురు, దుర్గాసి భాస్కర్‌రెడ్డి, చంద్రశేఖర్‌రెడ్డి పాతిర్ల, ప్రవీణ్‌యాదవ్ పాలిన, జయప్రకాశ్ రెడ్డి, పిట్ట, శాసనపురి నరేష్, మురపాల లక్ష్మీనారాయణ.

ఇచ్ఛాపురం పట్టణం: కన్వీనర్ సప్ప చిరంజీవి, కో-కన్వీనర్లు బచ్చు జగన్, సాలిన ప్రదీప్‌నంద, అరుణారెడ్డి వాకాడ, బుడ్డెపు త్రినాథ్, సింహాచలం మల్లిన.


పలాస మండలం: కన్వీనర్ కొల్లి నారాయణరావు, కో-కన్వీనర్లు పల్లి చలం, రఘుపాత్రుని రామ్మోహన్, మురిపింటి సిద్దు, ఖగేశ్వర దొర.

మందస మండలం: కన్వీనర్ గున్న రమణ, కో-కన్వీనర్లు బెలమర జీవన్, మజ్జి హేమాచలం, అగ్గున కిరణ్‌కుమార్, గుంపు జగదీష్.


వజ్రపుకొత్తూరు మండలం: కన్వీనర్ పుక్కళ్ల లక్ష్మణ్, కో-కన్వీనర్లు మద్దు జశ్వంత్, గిన్ని రాజు, తమ్మినేని ప్రణీత్‌కుమార్, దున్న కృష్ణ.

పలాస-కాశీబుగ్గ మున్సిపాలిటీ: కన్వీనర్ యాళ్ల సంతోష్, కో-కన్వీనర్లు నంబళ్ల రమేష్, పల్లి వేణుగోపాలరెడ్డి, తంగుడు కనకరాజు, డబ్బీరు సురేష్ కుమార్.

రాజీతో కేసులు పరిష్కారం



సోంపేట: లోక్ అదాలత్ నిర్వహిస్తున్న జడ్జి రాము



కాశీబుగ్గ: మాట్లాడుతున్న జడ్జి రవిశంకర్



టెక్కలి: లోక్ అదాలత్ నిర్వహిస్తున్న దృశ్యం



కోటబొమ్మాళి: లోక్ అదాలత్‌లో పాల్గొన్న జడ్జి హరిప్రియ

టెక్కలి: పలు కేసుల్లో సంవత్సరాల తరబడి కోర్టులను ఆశ్రయిస్తున్న కక్షిదారులు రాజీమార్గంలో ఆయా కేసుల నుంచి విముక్తి పొందాలని టెక్కలి సీనియర్ సివిల్ జడ్జి టి.హరిత సూచించారు. శనివారం కోర్టు ఆవరణలో నిర్వహించిన జాతీయ లోక్ అదాలత్‌లో 419 కేసులను పరిష్కరించారు. వాటిలో 59 క్రిమినల్ కేసులు, 338 పెట్టీ కేసులు, 4 సివిల్, ఒక పీఎల్‌సీ కేసు, 3 మనోవర్తి కేసులు ఉన్నాయి. కార్యక్రమంలో జూనియర్ సివిల్ జడ్జి చక్రవర్తి మల్ల, ఏజీపీ పి.వైకుంఠరావు, న్యాయవాదులు పి.చంద్రుడు, ఎస్.సూర్యరాజు, ఎస్.ధర్మరాజు, కె.వెంకట్రావు, పి.బాబురావు, డి.వివేకానందా, పి.సాయిరాజు, పి.మధుబాబు, ఎం.గోవింద్, సిబ్బంది ఎస్.లోకేశ్వరరావు, సోమేశ్వరరావు, అప్పారావు తదితరులు పాల్గొన్నారు. అలాగే టెక్కలి సెకండ్ క్లాస్ మేజిస్ట్రేట్ కోర్టు ఆవరణలో నిర్వహించిన జాతీయ లోక్ అదాలత్‌లో భాగంగా సెకండ్ క్లాస్ మేజిస్ట్రేట్ సంపతిరావు నారాయణరాజు 44 కేసులను పరిష్కరించారు. టెక్కలి, నందిగాం, మెళియాపుట్టి పోలీస్‌స్టేషన్ల పరిధిలో కేసులను పరిష్కరించారు.

కాశీబుగ్గ: కేసుల పరిష్కారంలో రాజీయే రాజమార్గమని పలాస జూనియర్ సివిల్ జడ్జి పి.రవిశంకర్ అన్నారు. పలాస జూనియర్ కోర్టులో శనివారం నిర్వహించిన జాతీయ లోక్ అదాలత్‌లో మొత్తం 2,217 కేసులు పరిష్కారమయ్యాయని తెలియజేశారు. కార్యక్రమంలో న్యాయవాదులు తాండ్ర మురళీమోహన్, పిండి వెంకటరావు, ఎస్.విశ్వేశ్వరరావు, బీఆర్‌కే పట్నాయక్, జీఎంఎస్ అనిల్‌రాజు, పీఎల్ నారాయణ, కోత రజిని, ప్రభాకర్, సుధారాణి, ఉషారాణి, లక్ష్మి, దివ్య, ఎస్‌ఐ మధు, సీసీ నారాయణ తదితరులు పాల్గొన్నారు.

ఇచ్ఛాపురం: స్థానిక జూనియర్ సివిల్ జడ్జి కోర్టు ఆవరణలో జూనియర్ సివిల్ జడ్జి పి.రవిశంకర్ ఆధ్వర్యంలో నిర్వహించిన జాతీయ లోక్ అదాలత్ ద్వారా 872 కేసులు పరిష్కరించారు. కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షుడు సీతయ్య, బార్ అసోసియేషన్ సభ్యులు, పోలీసు అధికారులు పాల్గొన్నారు.

సోంపేట: పట్టణంలోని కోర్టుల సముదాయంలో నిర్వహించిన జాతీయ లోక్ అదాలత్‌లో 556 కేసులు పరిష్కారమైనట్లు అదనపు జూనియర్ సివిల్ జడ్జి ఎ.రాము తెలియజేశారు. లోక్ అదాలత్ ద్వారా ఇరువర్గాలకు న్యాయం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో మెంబర్లు బెనర్జి, కాశీప్రసాద్, న్యాయవాదులు కె.వెంకటేశ్వరరావు, ఎస్.భాస్కరరావు, డి.జోగారావు, ఎస్.లావణ్య చౌదరి తదితరులు పాల్గొన్నారు.

కోటబొమ్మాళి: స్థానిక కోర్టులో జరిగిన లోక్ అదాలత్‌లో 577 కేసులు పరిష్కరించినట్లు నరసన్నపేట జూనియర్ సివిల్ జడ్జి(కోటబొమ్మాళి ఇన్‌చార్జి జడ్జి) సి.హరిప్రియ తెలియజేశారు. కార్యక్రమంలో రెండో తరగతి మెజిస్ట్రేట్ ఎస్.భాస్కరరావు, ఏపీపీ డి.హరిప్రియ, న్యాయవాదులు పి.అర్జునరావు, వి.అప్పలనాయుడు, డి.నరసింహమూర్తి, కె.కృష్ణమూర్తి, పి.వాసుదేవరావు తదితరులు పాల్గొన్నారు.